06ATP27_06ATP27.qxd 18-05-2023 PM 11:10 Page 1



## చట్టవ్యతిరేక చర్యలు చేపడితే సహించం

### పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



పోలీస్‌స్టేషన్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ మాధవరెడ్డి

**బత్తలపల్లి, మే 18 ప్రభాతవార్త :** మండలంలో చట్టవ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించ వద్దని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఎస్ఐ శ్రీహర్షకు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీమాధవరెడ్డి అకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో క్రైం రేటు, ఫ్యాక్షన్ గ్రామాలు, సమస్యాత్మక గ్రామాలపై ఆరా తీశారు. మండలంలో ఎక్కడ ఫ్యాక్షన్ మూలాలు కనిపించినా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంత పెద్ద నాయకుడైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా ఉపేక్షించవద్దన్నారు. ఎప్పుడూ మండలంలోని ప్రతి గ్రామంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండలంలో గతంలో జరిగిన హత్యలు, వాటి పురోగతిపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఫ్యాక్షన్‌కు గరిశనపపల్లి, అప్పరాశ్చెరువు, ఈదుల ముష్టూరు గ్రామాలు వుండేవని ఇప్పుడు పరిస్థితులు సరిగావున్నాయని ఎస్ఐ ఆయనకు వివరించారు. ఫ్యాక్షన్ నాయకులు, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకళాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడ శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా గట్టిచర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో క్రైం రేటు తగ్గిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. గంజాయి, కర్నాటక మధ్యం, గుట్కా, పాన్‌మసాలాలు, బెల్టుషాపులు, జూదం తదితర వాటిపై దృష్టి పెట్టి అరికడుతున్నామన్నారు. ప్రజలు సైతం తమకు మద్దతుగా వుండి అసాంఘిక చర్యలు రూపుమాపేందుకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలతో సమస్యలపై చర్చించారు. ఈ తనిఖీలో డిఎస్పీ శ్రీనివాసులు వున్నారు. అంతకు ముందు సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు.

## భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించండి

### ఏళ్లు గడుస్తున్నా అందని పరిహారం



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

**బత్తలపల్లి, మే 18 ప్రభాతవార్త :** అనంతపురం కదిరి జాతీయరహదారి నాలుగులైన్ల నిర్మాణానికి భూములు కోల్పోయి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదని బాధిత రైతులు తహశీల్దార్ యుగేశ్వరీదేవికి వినతి పత్రం అందజేశారు. గురువారం బాధిత రైతులు మాట్లాడుతూ 2018లో రాప్తాడు నుండి బత్తలపల్లి వరకు నాలుగులైన్ల రోడ్డు విస్తరణ పనులు జరిగాయి. ఆ విస్తరణలో భూములు కోల్పోయిన రైతులందరికి పరిహారం వచ్చినా 2ఎకరాల 53సెంట్లకు పరిహారం రాలేదన్నారు. ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. భూపరిహార లిస్టులో మిస్సింగ్ జరిగిందని, వెంటనే ఈ విషయాన్ని జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు మిస్సింగ్ లిస్టును 2021లో కేంద్ర అధికారులకు పంపామని, అక్కడి అధికారులు అప్రూవల్ ఇవ్వగానే పరిహారం విడుదల అవుతుందని జాతీయ రహదారుల అధికారులు తమకు చెప్పారన్నారు. మార్కెట్‌లో సెంటు భూమి ధర లక్షల్లో వుండగా పరిహారం మాత్రం రూ. 30వేలు మాత్రమే వుందని అది సంవత్సరాలు గడచినా రాలేదని బాధను వ్యక్తం చేశారు. పరిహారం విడుదల చేయని పక్షంలో తమ భూములలో వాహనాలు తిరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. అనంతరం తహల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## విద్యా కానక కిట్లు పరిశీలించిన అధికారులు



విద్యాకానక కిట్లు పరిశీలిస్తున్న అధికారులు

**బత్తలపల్లి, మే 18 ప్రభాతవార్త :** వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే జగనన్న విద్యాకానుక కిట్లను ఎంపిడిఓ శ్రీదేవి, ఎంఈఓ చాముండేశ్వరీలు పరిశీలించారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిల్వ వుంచిన జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింటును వారు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎంతమంది విద్యార్థులు వుండేది, వారికి ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, డిక్షనరీలు ఎన్ని వచ్చింది, బెల్టులు కొలతల మేరకు వచ్చాయా లేదా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి అన్ని రకాల వస్తువులతో కూడిన కిట్లు అందించాలన్నారు. వారి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంటు గాయత్రి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.


## నాడు నేడు పనులు గడువులోగా పూర్తి చేయండి



నాడు, నేడు పనులపై హెచ్ఎంతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపిడిఓ

**బత్తలపల్లి, మే 18 ప్రభాతవార్త :** మండలంలో చేపట్టిన నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలంటూ ఎంపిడిఓ శ్రీదేవి కాంట్రాక్టర్లకు సూచించారు. గురువారం ఆమె మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధ్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగానే నాడు నేడు కింద కోట్లాధి రూపాయలు వెచ్చించి క్లాస్ రూంలు, మరుగుదొడ్లు నిర్మిస్తోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి నిర్మాణాలు పూర్తీ చేయాలన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మిస్తోన్న అదనపు తరగతి గదులకు నాలుగురోజుల క్రితం స్లాబ్ వేసినట్లు ఇంచార్జ్ హెచ్ఎం మహమ్మద్ జాన్ ఎంపిడిఓకు తెలిపారు. మంజూరయిన మొత్తం, ఖర్చు చేసిన మెత్తం తదితర అంశాలపై హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎరెట ఎంఈఓ చాముండేశ్వరి, సిఆర్పీలు రమణ, సునీత, ఇంజనీరిగ్ సహాయకురాలు గాయత్రి తదితరులు వున్నారు.

## 40వ రోజు అన్నదాన కార్యక్రమం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**ధర్మవరం,మే 18 ప్రభాత వార్త:** ధర్మవరంలో ప్రభుత్వ అసుపత్రి పక్కనున్న పాత అన్న క్యాంటీన్ వద్ద 40వ రోజు ధర్మవరం నియోజక వర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశానుసారం అన్నదానం కిర్తిశేషులు శ్రీశైలం నాగలక్ష్మి జయంతి సందర్బంగా నేడు పేదప్రజలకు ఉచితభోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్ ద్వారా అందజేశారు. ఈ సందర్బంగా టిడిపి పార్టీ నాయకులు మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు మూసివేతతో వైసీపీ ప్రభుత్వం ప్రతి పేద వాడి కగుపు కొట్టిందని టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇక వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని ప్రతిపేదవాడి ఆహారభద్రతకు భరోసానిస్తూ ప్రతి మండల స్థాయిలో రెండు అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి ప్రతి పేద వాడి కడుపు నింపుతామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలతో పాటు పురుషోత్తం గౌడ్, శ్రీశైలం గురుస్వామి గౌడ్, శ్రీశైలం గగన్‌తేజ్ గౌడ్. శ్రీశైలం విశాల్ గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడివేడిగా సర్వ సభ్య సమావేశం

- సమస్యలపై ధ్వజమెత్తిన జడ్పిటిసి డిసి అశోక్
- బెంబేలెత్తిన అధికారులు..
- ప్రజా ప్రతినిధులపై అధికారుల చిన్న చూపు



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని ప్రశ్నిస్తున్న జడ్పిటిసి డిసి అశోక్



ట్రాన్స్‌కో ఏఈని ప్రశ్నిస్తున్న కోఆప్షన్ మెంబర్ రఫిక్, జడ్పిటిసి డిసి అశోక్‌లు

**సోమందేవపల్లి, మే 18 ప్రభాత వార్త :** ప్రస్తుత వైకాపా రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పాలనను ముందుకు తీసుకెళ్లాల్సిన అధికారులు నామమాత్రపు పాత్ర వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులను చేరవేయడంలో వహిస్తున్న అలసత్వంపై మండల జడ్పిటిసి డిసి అశోక్‌కుమార్ సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వెల్లిబుచ్చుతూ ధ్వజమెత్తారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సభకు ఎంపిపి గంగమ్మ వెంకట రత్నం, అధ్యక్షత వహించగా జడ్పిటిసి, తహశీల్దారుల తోపాటు పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరయ్యారు. అజెండా వివరాలను ఎంపిపి మురళీ కృష్ణ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజినేయులు నాయక్ మాట్లాడుతూ.. విద్యాశాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు విప్లవాత్మక మార్పులు, పథకాల గురించి ఏకరువుపెట్టారు. అనంతరం సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థపై జరిగిన చర్చలో సర్పంచు మండ్లి కిష్టప్ప, కోఆప్షన్ మెంబర్ రఫిక్‌లు ఎంపిడిఓపై ధ్వజమెత్తారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు ఉన్నారన్న విషయాన్ని సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థ గుర్తించడం లేదన్నారు. మితిమీరిన జవాబుదారి తనంతో వ్యవహరిస్తూ ప్రజల్లో తమను అపహాస్యం పాలు చేస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. లెక్కలేని తనంతో తమకు తామే అధికారులమని భావిస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో పలు సందర్భాల్లో అలసత్వం వహిస్తూ తమను లెక్క చేయడం లేదని అందుకు గల ఉదాహరణగా కొన్ని కారణాలను వివరించారు. ఎంపిడిఓ నీళ్ల నములుతూ ప్రభుత్వ ఆదేశానుసారం సచివాలయ సిబ్బందితో పని చేయిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తాము ఇకఎందుకు అంటూ ఈ సమావేశాలు నిర్వీర్యం అంటూ సర్పంచులు, ఎంపిటిసిలు సభను బాయ్‌కాట్ చేయడానికి ఉపక్రమించారు. పరిస్థితి చేయిదాటిపోవడంతో జడ్పిటిసి డిసి అశోక్‌కుమార్ జోక్యం చేసుకుని సబికులను చక్కదిద్దారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ మాట్లాడటానికి ఉపక్రమించగా జడ్పిటిసి ఆగ్రహం వెలిబుచ్చారు. మండల కేంద్రంలోనిపలు కాలనీల్లో ఉప్పునీరు(ఫ్లోరైడ్) నీటితో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నా రెండేళ్లుగా సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నా పట్టించుకున్న అధికారులు లేరని వాపోయారు. స్థానిక ఆంజినేయస్వామి గుడి వద్ద ఉన్న ఉప్పు నీటి బోరును తక్షణమే నిలిపివేయాలన్నారు. అదే విధంగా గ్రామంలో నీటి సరఫరా క్రమబద్ధీకరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు పిలుపు నివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. మండలంలో ఇరిగేషన్‌శాఖ పనితీరు అస్తవ్యస్థంగా తయారైందన్నారు. సోమందేపల్లి చెరువులో నడిబొడ్డున కంకర క్వారీ యజమానులు రోడ్డునిర్మించుకుని చెరువులను, రైతులను నట్టేట ముంచారన్నారు. సోమందేపల్లి చెరువు ఆయకట్టు కింద సుమారు 300 ఎకరాలు సాగుభూమి ఉండగా రోడ్డు వేయడంతో పంటలు పండించడానికి వీలు కాక భూములు నిస్తేజం అయ్యాయన్నారు. క్వారీ ఏర్పాటుతో ప్రతిసిద్ది గాంచిన పెద్దకొండ నేడు చిన్నగుట్టగా తయారైందన్నారు. నిత్యం వందలాది టిప్పర్ వాహనాలు నడుస్తూ కోట్లాదిరూపాయల మండల ప్రజల ఆర్థికవనరులను దోచుకుంటున్నారన్నారు. కొన్నేళ్లుగా తిష్టవేసిన ఈ క్వారీని గ్రామం నుంచి తరిమి కొట్టాలని అందుకు సహకరించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రశ్న లేదన్నారు. అనంతరం తహశీల్దారు సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ.. మండలంలో పకడ్బందీగా ప్రతి గ్రామంలో భూ సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. రేషన్‌కార్డులు, ఇంటి స్థలాల మంజూరులో లబ్దిదారులకు ఎప్పటికప్పుడు సహకరిస్తున్నామన్నారు. అయితేసోమందేపల్లి చుట్టుపక్కల కొందరు విదేశీ వ్యాపారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, కొన్ని చోఎట్ల అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న సమాచారం తమ వద్ద ఉందని భవిష్యత్తులో వాటన్నింటినీ అరికడతామన్నరు. కార్యక్రమంలోపలు శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, తీరు తెన్నులను వివరిస్తూ లోపాలపై సభ్యుల సూచనలు, సవరణలను తీసుకున్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకోండి

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి- వై.ఎస్.ఆర్ జలకళ కింద రైతులకు మోటార్లు, స్టార్టర్లు, పైపులు, ఇతరత్రా సామాగ్రి పంపిణీ



రైతులకు మోటార్లు, స్టార్టర్లు, పైపులు, ఇతరత్రా సామాగ్రిను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 18 ప్రభాత వార్త :** చిన్న, సన్నకారు రైతు లు పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలన్న ఉద్దే శంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సా హాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ రరెడ్డి అన్నారు. వై.ఎస్.ఆర్ జలకళ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం ద్వారా ఉచితంగా వేసిన బోర్‌వెల్‌ల లబ్దిదారులకు ఉచితంగా మోటార్లు, స్టార్టర్లు, పైపులు, ఇతరత్రా సామాగ్రి పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం రాయదుర్గం క్లస్టర్ సహాయ సంచాలకులు జయకుమార్ అధ్యక్షతన జరుగగా మాజీ ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ చందాచంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వ తమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు షేక్షానుపల్లి, లత్తవరం, ఆమిద్యాల గ్రామాలకు చెందిన 9 మంది రైతులకు సామాగ్రిని పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ప్రతిపక్ష నేతగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కొక్కటిగా ఇప్పటి వరకు 98శాతం హామీలను అమలు చేశారని పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్ జలకళ కింద అర్హులైన రైతులకు 5 నుండి 6 లక్షల రూపాయల వరకు విలువైన సామాగ్రిను ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. రైతులు సామాగ్రిని వినియోగించుకొని ఏడాదికి రెండు, మూడు పంటలను కూడా పండించుకునే వెసులుబాటు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, జెడ్‌బీఎన్‌ఎఫ్ ఎంసీప పెద్దరెడ్డి, మోపిడి, లత్తవరం సర్పంచులు సిద్దప్ప, వంశీకృష్ణ, వైసీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, ఉపాధిహామీ ఏపీడీ అసిస్టెంట్ దేవరాజు, ఏపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**అగళి, మే 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కురుసాంగనపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. వీరి వెంట విసి శ్రీధర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. ఉపాధిహామీ కూలీలకు ఒక వరమని, దీనిని సద్వినయోగం చేసుకోవాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకుంటే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కూలీల సంఖ్యను పెంచాలని ఏపిఓ శివన్నకు ఈసి శ్రీధర్‌కు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



చాకలి నకసింహులు (ఫైల్ ఫోటో)

**ధర్మవరం,మే 18,ప్రభాతవార్త:** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ ఎల్ త్రీ లో నివాసం ఉంటున్న చాకలి నరసింహులు (36) కుటుంబ కలహాలతో ఆత్మ హత్య చేసు కున్నాడు. ఇతను గృహ నిర్మాణ కార్మికుడుగా పని చేసేవాడు. తాగుడుకు బానిసయ్యి కుటుంబ కలహాలతో గురువారం ఉదయం ఎవరు లేని సమయంలో తన నివాసంలో ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానాకులు తెలిపారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య శోభ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు.

## సంక్షేమ క్యాలెండర్లు ఆవిష్కరణ



సంక్షేమ క్యాలెండర్లు విడుదల దృశ్యం

**అమరాపురం, మే 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యలయం నందు ప్రభుత్వ విడుదల చేసిన సంక్షేమ క్యాలెండర్లను ఎంపిడిఓ ముని స్వామి అద్వార్యంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలలో భాగంగా యే యే నెలలో సంక్షేమ పథకాలు ప్రభుత్వ విడుదల చేస్తుందో దినికి సంబందించిన సంక్షేమ క్యాలేండర్లను అయా సచివాలయ పరిధిలో ప్రకటించాలని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమం నందు గ్రామ పంచాయితీ కార్యదర్శులు నరేష్ బాబు, ఈరన్న, శ్రీరాములు, శర్మ, గౌరమ్మ, నాగవేణి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల దశాబ్దాల కలను నెరవేర్చాం..!

- మైలారంపల్లి ముంపు బాధితులకు ఇంటిస్థలాలు చూపే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు



ఇంటిస్థలాల లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు



కొలతలువేసి స్థలాలు చూపుతున్న అధికారులు

**ఉరవకొండ, మే 18 ప్రభాత వార్త :** పీఏబీఆర్ ముంపు బాధితుల దశాబ్దాల కలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కృషితో వైసీపీ ప్రభుత్వం నెరవేర్చిందని ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందు, వక్ఫ్ బోర్డు జిల్లా డైరెక్టర్ మీరాన్‌బాషా, పెన్న హోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి అన్నారు. మండల పరిధిలోని పి.కౌకుంట్ల పంచాయతీ పరిధిలోగల మైలారంపల్లి గ్రామంలో గత వారంలో ఇంటిపట్టాలు పొందిన 62 మంది లబ్దిదారులకు సర్వే నంబర్ 462లో కొలతలు వేసి స్థలాలు చూపే కార్యక్రమం మండల సర్వేయర్ రత్నాకర్ బృందం గురువారం చేపట్టగా వారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ముంపు బాధితులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇంటిపట్టాలు ఇచ్చి ఇళ్ల మంజూరు చేయించడమే కాకుండా పట్టాలిచ్చిన వారంలోనే స్థలాలు చూపిస్తామన్నారని నేడు అది నెరవేరుతోందన్నారు. స్థలాలు చూపించడం జరిగింది కాబట్టి లబ్దిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలు ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, వ్యాసాపురం ఉలిగన్న, దయ్యాల నాగరాజు, శీనా, కర్రెన్న, ఇమామ్, అల్లాబకాష్, ఖాసీం, స్వరూప్, మహేష్, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## గుత్తిలో చోరీ - కారు అపహరణ

**గుత్తి, మే 18 ప్రభాతవార్త :** పట్టణంలోని బిసి కాలనీలో నివాసం వుండే షేక్‌బాష అనే వ్యక్తి ఇంటిలో చోరీ జరిగింది. అనంతరం అతని కారును అపహరించారు. వివరాలు ఇలా వున్నాయి. వేసవి ఉక్కపోత కారణంగా బాష కుటుంబసభ్యులతో ఇంటిపై నిద్రిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని అఘంతకులు వారు నిద్రిస్తున్న స్థలం నుండి తాళాలు అపహరించి ఇంటిలో చొరబడ్డారు. ఇంటిలో భద్రపరిచిన లక్ష రూపాయల విలువైన సిగరెట్లు, 3 వేల రూపాయల నగదు చోరీ చేశారు. అనంతరం ఇంటి బయటకు పార్కింగ్ చేసి వుంచిన బాషకు చెందిన వేగనార్ కారును అపహరించి పరారయ్యారు. సంఘటనా స్థలాన్ని సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. అదేవిధంగా క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలు సేకరించారు. లభ్యమైన సిసి పుటేజిలు, సాంకేతిక నైపుణ్యం సాయంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గుత్తి డిప్యూటి తహశీల్దార్‌గా లలిత

**గుత్తి, మే 18 ప్రభాతవార్త :** మండల రెవెన్యూశాఖ ఉపతహశీల్దార్‌గా లలిత పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో విధులునిర్వహిస్తున్న డిటి హాజివలి అనారోగ్యంకారణంగా మృతిచెందారు. ఆయనస్థానంలో ఉన్నతాధికారులు లలితను నియమించారు. దీంతో ఆమె బాధ్యతలు చేపట్టారు.

## గుండెపోటుతో ఉప సర్పంచు మృతి

**బెలుగుప్ప, మే 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఉపసర్పంచు పెద్దిరెడ్డి (58) మృతిచెందాడని అతని కుమారుడు అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పార్థవ దేహాన్ని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి నక్కలపల్లి గ్రామాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ గ్రామానికి చెందిన సర్పంచు రామిరెడ్డి, ముత్యాలరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండలకన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండోప్రెసిడెంట్ శివలింగ, కరుణాకర్, పాతన్న, పాటిల్ నాగిరెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఆదెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత



ఆదెమ్మ కుటుంబ సభ్యులతో మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, మే 18 ప్రభాతవార్త :** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, కుంటిమద్ది పంచాయితీ, శ్రీహరిపురం గ్రామానికి చెందిన సీనియర్ తేదేపా నాయకుడు, మాజీ సర్పంచు కొడిదెల చెన్నకేశవులు భార్య కొడిదెల ఆదెమ్మ గత వారంలో మరణించగా, నేడు ఆమె పెద్ద ఖర్మ సందర్భంగా వారి గ్రామానికి వెళ్లి, ఆదెమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించి, వారి కుటుం సభ్యులతోపాటు, ఎల్.నారాయణచౌదరి, రామమూర్తి, రంగయ్య, పరంధామ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో ఇచ్చిన పట్టాలను రద్దు చేయండి

- కాలనీ వాసులు తహశీల్దారుకు వినతి



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

**పెనుకొండ, మే 18 ప్రభాతవార్త :** కాలవలో ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని పెనుకొండ నగర పంచాయితీ 17వ వార్డు నారాయణమ్మ, కాలనీకి చెందిన మహిళలు గురువారం తహశీల్దారు స్వర్ణలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. నారాయణమ్మ కాలనీ పక్కన ఉన్న కాలువకు ఇద్దరికీ ఇంటి పట్టాలు మంజూరు చేశారన్నారు. వర్షాకాలంలో ఈ కాలువ ద్వారా పెద్ద ఎత్తున నీరు ప్రవహిస్తోందని కాలువను పూడ్చివేసి ఇళ్ల నిర్మిస్తే వర్షపు నీరుతో కాలనీ జలమయమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలనీలో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలబడి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కొంత మంది నాయకులు కాలువపై కన్నేసి ప్రభుత్వ భూమిని పట్టాలుగామార్చుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. నగర పంచాయితీ, రెవెన్యూ అధికారులు స్థలాన్నిపరిశీలించి ఇంటి పట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్‌నారాయణనుకలిసి సమస్యను తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్య పరిష్కారానికి అధికారులను పంపుతామని సమస్యలేకుండా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్యేపై చెప్పులు దాడి కేసు నింధితులకు బెయిల్ మంజూరు

- దాడి ఘటనపై నిజా నిజాలు నెగ్గు తేల్చాలి- నాగభూషణ్‌రెడ్డి



బెయిల్‌పై బయటకు వస్తున్న నాగభూషణ్‌రెడ్డి

**పెనుకొండ, మే 18 ప్రభాతవార్త :** పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులు దాడి కేసులో అరెస్టు అయిన నింధితులు గురువారం బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ అసమ్మతి నాయకుడు నాగభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాన్వాయ్‌పై చెప్పులు విసిరిన ఘటనపై పోలీసులు నిజానిజాలు నెగ్గు తేల్చాలన్నారు. విచారణ చేపట్టకుండా తనపై రాజకీయ కుట్రతోకేసులో ఇరికించారని వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్య నిజాలు తెలుసుకుని ప్రవర్తిస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మంలడం వైసీపీ అసమ్మతి నాయకురాలు అశ్వర్థమ్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్ భీమా తక్షణ సాయం అందజేత



భీమాను అందజేస్తున్న సర్పంచ్

**గోరంట్ల, మే 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలసముద్రం గ్రామ వాసి అయిన మాల రావణాంజినమ్మ అనారోగ్యం కారణంగా మరణించింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ గంగప్ప, ఎంపీపీ ప్రమీల మూర్తి వెంటనే స్పందించి వారికి తక్షణ సహాయం క్రింద పది వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణకు, మరియు సర్పంచ్ గంగన్నకు కృతజ్ఞతలు తాలిపాలరు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ గోవిందరెడ్డి, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ లోకేష్ నాయక్, వాలంటీర్ చంద్రశేకర్‌రెడ్డి, మంజునాథ్ మరియు పుర బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడి విత్తన వేరుశెనగకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా



మండల వ్యవసాయ అధికారి మహబూబ్ భాషా

**గోరంట్ల,మే 18,ప్రభాతవార్త:** సబ్సిడి విత్తన వేరుశెనగ కోసం మండల పరిధిలోని రైతులు గురువారం నుండి తమ సంబందిత రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యస్.మహబూబ్ భాషా తెలిపారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కె సిక్స్ రకం 4387 క్వింటాల్ మండలానికి కేటాయించారని, రైతులు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్‌లు తీసు కోని రైతు భరోసా కేంద్రాలలో సమర్పించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్‌లు రైతు భరోసా కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని, అర ఎకరాకు 30 కేజిలకు 1674 రూపాయలు, అర ఎకరా నుండి ఒక ఎకరా వరకు 60 కేజిలకు 3348 రూపాయలు, ఒక ఎకరా పైన 90 కేజిలకు 5022 రూపాయలు ధరలు రైతులు చెల్లించాల్సి ఉంటుందని ఈ అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగంచేసు కోవాలని వ్యవసాయఅధికారి మహబూబ్‌భాషా తెలిపారు.

## ఉపాధిహామీలో పండ్ల తోటల పెంపకానికి సదావకాశం



ఉద్యోగులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపిడిఓ

**అగళి, మే 18 ప్రభాత వార్త :** ఉపాధిహామీ పథంలో పండ్ల తోటల పెంపకానికి మంచి అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నరేంద్రకుమార్ అన్నారు. 17 రకాల పండ్ల తోటల పెంపకానికి అవకాశం ఉందన్నారు. మామిడి, జామ, మునగ, దానిమ్మ, సపోటల లాంటివి పెంపకానికి గుంతల తవ్వకంతోపాటు నీటి సరఫరాకు ఎరువుల మందులకు దాదాపు లక్ష వరకు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా మండలంలో కూలీల సంఖ్యను పెంచాలని, ఏపిఓ శివన్నకు ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇసి శ్రీధర్, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

